## క్లుప్తంగా

### నేడు గడప గడపకు మన ప్రభుత్వం

మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని 33వ వార్డు పరిధిలో గురువారం సాయంత్రం 3 గంటలకు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వార్డు ఇన్‌చార్జి ముత్తారెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు హాజరుకావాలని బుధవారం ఓ ప్రకటనలో కోరారు.

### డ్రాపౌట్ విద్యార్థులపై ప్రత్యేక సర్వే

పుల్లలచెరువు: గ్రామాల్లో బడిమానేసిన విద్యార్థులపై ప్రత్యేక సర్వే చేస్తున్నట్లు ఎంఈవో–2 ఇందిర తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలపై గ్రామాల్లో ప్రత్యేక సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. బడిమానేసిన పిల్లలను గుర్తించి సమీపంలోని పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అందులో భాగంగా సి.కొత్తపల్లిలో జొన్నలగడ్డ శామ్యూల్ అనే విద్యార్థిని గుర్తించి సమీపంలోని జెడ్పీ పాఠశాలలో ఆరో తరగతిలో చేర్పించి చైల్డ్ ఇన్ఫోలో నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కూడా గ్రామాల్లో సర్వేపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈమె వెంట సీఆర్‌పీ నాగేంద్రుడు పాల్గొన్నారు.

### శ్మశానానికి స్థలం కేటాయించాలి

గిద్దలూరు రూరల్: మండలంలోని నరవ గ్రామ పంచాయతీ పరిధి ఎస్.బయనపల్లెలో దళితులకు శ్మశానానికి స్థలం కేటాయించాలని కోరుతూ దళిత సంఘ నాయకులు బుధవారం గ్రామ సర్పంచి బండి శ్రీనివాసులుకు, కార్యదర్శి రామ తులసికి వినతి పత్రం అందజేశారు. శ్మశానానికి స్థలం లేకపోవడంతో దళితులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.

### అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పుల్లలచెరువు: మండలంలోని పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వై.పాలెం సీడీపీవో పద్మావతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రెంటపల్లి (బిసి–డి), సి కొత్తపల్లి (ఓసీ), ముటుకుల–1( ఓసీ)లో అర్హులు ఉంటే ఈ నెల 31వ తేదీలోపు ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సీడీపీవో సూచించారు.

### పాఠశాల ఆకస్మిక తనిఖీ

గిద్దలూరు రూరల్: మండలంలోని వెల్లుపల్లెలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను స్థానిక ఎంపీపీ కడప లక్ష్మి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య మధ్యాహ్న భోజనం, వసతి వంటి వాటిపై అక్కడి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు పూర్తి నమ్మకం కలిగించేలా ఉపాధ్యాయులు ప్రయత్నించాలని ఆమె కోరారు.

### విద్యార్థులు కష్టపడి చదవాలి

ముండ్లమూరు: విద్యార్థులు కష్టపడి చదివితేనే మంచి భవిష్యత్ ఉంటుందని ఎంఈఓలు సుబ్బారావు, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని మారెళ్లలో శ్రీసాయి ప్రన్విత్రాంజలి ప్రైవేట్ పాఠశాలలో వసతులను బుధవారం వారు పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని సూచించారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటారు.

### వినియోగదారులకు మెరుగైన సేవలు

ముండ్లమూరు: విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని ఆ శాఖ ఏడీఈ పిచ్చయ్య సూచించారు. బుధవారం ఆయన స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించి, రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండి విద్యుత్ సరఫరాలో సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. విద్యుత్ రాయితీని ఎస్సీ, ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పెండింగ్ విద్యుత్ బకాయిల వసూళ్లపై సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఏఈ భూరాజు, సిబ్బంది ఆంజనేయులు పాల్గొన్నారు.

### గొర్రెలకు ఉచిత బీమా కల్పించాలి

మార్కాపురం: పశు బీమా పథకంలో గొర్రెలకు ఉచితంగా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఏపీ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మార్కాపురం పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటసుబ్బయ్యకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు గంగరాజు, సంపత్ శ్రీను, రంగయ్య, మర్రి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### ఈ–క్రాప్ నమోదు తప్పనిసరి

తర్లుపాడు: రైతులు తప్పనిసరిగా ఈ–క్రాప్ నమోదు చేసుకోవాలని అగ్రికల్చర్ ఏఓ టి.వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం మండలంలోని కేతగుడిపిలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఏఓ మాట్లాడుతూ.. ఈ క్రాప్ నమోదుతో పీఎం కిసాన్, ఉచిత పంటల బీమా తదితర పథకాలు వర్తిస్తాయని చెప్పారు. ఆర్బీకేల్లో యురియా, డీఏపీ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్ద మస్తాన్‌తో పాటు వీఏఏ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకే ప్రభుత్వ పాలన


నాయుడుపాలెంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీడీఓ, వైస్ ఎంపీపీ


మార్కాపురంలో రేషన్ కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి


పుల్లలచెరువు: నాయుడుపాలెంలో పత్రాలు అందజేస్తున్న కన్వీనర్ సుబ్బారెడ్డి


అర్ధవీడు: ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ విజయ

మార్కాపురం టౌన్ : పట్టణంలోని 29,30,31,32 వార్డులకు సంబంధించి జగనన్న సురక్ష కార్యక్రమం మీనా మసీదు ప్రాంతంలో నిర్వహించారు. మునిసిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ చేతులమీదుగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ జేసీఎస్ కన్వీనర్ రవిచంద్ర, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్–2 అంజమ్మ శ్రీనివాసులు, ఇన్‌చార్జి కమిషనర్ సుభాని, కౌన్సిలర్లు ఖుర్షీద్, నాగ అరుణ, షేక్షావలి, నాగూర్ వలి పాల్గొన్నారు.

**రేషన్ కార్డులు అందించిన ఎమ్మెల్యే**

6వ వార్డు పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆదిలక్ష్మి, షేక్ చాందిని అనే మహిళలకు మంజూరైన రేషన్ కార్డులను ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి అందించారు. కార్యక్రమంలో 18వ బ్లాక్ కౌన్సిలర్ కరీముల్లా, 13వ బ్లాక్ ఇన్‌చార్జి ఉత్తమ కుమార్, సిబ్బంది మురళి, శాంతి పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: జగనన్న సురక్ష పథకంతో ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతున్నాయని ఎంపీపీ కడప లక్ష్మి అన్నారు. మండలంలోని వెల్లుపల్లెలో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడారు. 11 రకాల సర్టిఫికెట్లను అధికార యంత్రాంగం ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయడం చాలా మంచి కార్యక్రమం అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎంపీడీఓ హేమలత, మండల ప్రత్యేకాధికారి విష్ణువర్ధన్, ఈఓఆర్డీ చెన్నారావు, సచివాలయం కన్వీనర్ ఓబులరావు పాల్గొన్నారు.

పెద్దారవీడు: ప్రజలకు సేవలు అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేసిందని ఎంపీడీఓ ఎం. నాసరురెడ్డి అన్నారు. మండలంలో సుంకేసుల సచివాలయంలో సర్పంచ్ గుడ్డె పోగు రమేష్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. దరఖాస్తులు పెట్టుకున్న 1954 మందికి ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఎంపీటీసీ భూతపాటి అబ్రవతి, పీఏసీఎస్ పెద్దిరాజు, యుగంధర్, వైఎస్సార్ సీపీ నాయకులు గుర్రం ముత్యాలయ్య, సానికొమ్ము మల్లారెడ్డి, ఆవుల చంద్రశేఖరరెడ్డి, జి.చిన్నసుబ్బయ్య, పీఏసీ చైర్మన్ దుగ్గి చిన్నారాయణరెడ్డి పాల్గొన్నారు.

త్రిపురాంతకం: జగనన్న సురక్ష ద్వారా అవసరమైన సర్టిఫికెట్లు వెంటనే అందించనున్నట్లు తహసీల్దార్ వి.కిరణ్ పేర్కొన్నారు. త్రిపురాంతకం గ్రామ సచివాలయం వద్ద బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 11 రకాల సర్టిఫికెట్లు రూపాయి ఖర్చు లేకుండానే వెంటనే అందిస్తున్నామని వివరించారు. ఎంపీడీఓ సాంబశివరావు, ఈఓఆర్డీ మురళీమోహన్, ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, సర్పంచ్ పొన్న వెంకటలక్ష్మి, ఉప సర్పంచ్ ఆళ్ల కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, ఎంపీటీసీలు రికమ్మ, మోహన్‌దాస్, వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, సచివాలయ కన్వీనర్ యల్లారెడ్డి, ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

పుల్లలచెరువు: జగనన్న సురక్షతో గ్రామాల్లోని అర్హులకు లబ్ధి చేకూరుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నాయుడుపాలెంలో ఈవోఆర్డీ బాలు నాయక్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంతో గ్రామాల్లో అర్హులకు పథకాలు అందేలా చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో అర్హులకు పత్రాలు అందజేశారు. సర్పంచ్ ఆవుల నారాయణమ్మ, చాపలమడుగు సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, తహసీల్దార్ దాసు, ఈవోఆర్డీ బాలునాయక్, పుల్లలచెరువు పీఏసీఎస్ చైర్మన్ గాలిరెడ్డి పాల్గొన్నారు.

అర్ధవీడు (కంభం): మండలంలోని మాగుటూరు, యాచవరం గ్రామాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ ముఖ్య అతిథిగా హాజరై సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుద్యోగులు, విద్యార్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు త్వరితగతిన అందుతున్నాయన్నారు. ఎంపీడీఓ జగదీష్, తహసీల్దార్ ఉషారాణి, సర్పంచ్‌లు పీరయ్య, లక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రాచర్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష పథకంతో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయని ఎంపీపీ షేక్ ఖాశింబీ అన్నారు. మండలంలోని అకవీడు, చినగానిపల్లె గ్రామ సచివాలయాల్లో బుధవారం జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించారు. నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు అగిడి తెసుకుని అక్కడ పరిష్కారించేలా చర్యలు చేపట్టారు. ఎంపీడీవో కె.కవితా చౌదరి, తహసీల్దార్ ఎం.దిలీప్ కుమార్, అకవీడు, చినగానిపల్లె సర్పంచ్‌లు తలపాటి దేవదానం, పగడాల రమేష్, ఎంపీటీసీ సుబ్బారాయుడు, పి.వియలాదేవి, వైఎస్సార్ సీపీ నాయకుడు పగడాల శ్రీరంగం పాల్గొన్నారు.

కొమరోలు: గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అవుతున్నాయని ఎంపీపీ కామూరి అమూల్య తెలిపారు. మండలంలోని రెడ్డిచెర్ల, సూరవారిపల్లి గ్రామ సచివాలయాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ కామూరి అమూల్య, జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం లబ్దిదారులకు వారు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. సర్పంచ్‌లు ఉమాదేవి, కాశమ్మ, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో నరసయ్య పాల్గొన్నారు.

ముండ్లమూరు: మండలంలోని నాయుడుపాలెంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పలువురు అర్జీదారులకు ఎంపీడీఓ కుసుమ కుమారి చేతులమీదుగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ మేడికొండ జయంతి, వైస్ ఎంపీపీ బంకా రమణమ్మ నాగిరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పొదిలి రూరల్: మండలంలోని కొండాయపాలెం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అర్జీదారులకు తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీకృష్ణ ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈఓఆర్డీ రాజశేఖర్, వీఆర్వో కిలారి సుబ్బారావు, మూగచింతల సర్పంచ్ దేవరపు చిన్నమ్మి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని చినమనగుండం, నాగంపల్లి గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కి దాసరి ఏడుకొండలు, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, ఈఓపీఆర్డీ జనార్దన్, సర్పంచ్‌లు వడ్లమూడి మురళీ, తాతిరెడ్డి చినవెంకటరెడ్డి, ఎంపీటీసీ కొంద్రు వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ ఉన్నం శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ తాతిరెడ్డి పెద వెంకటరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దర్శి: మండలంలోని శివరాజనగర్, బండివెలిగండ్ల, బసిరెడ్డిపల్లి గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, సర్పంచ్ కేసరి రాంభూపాల్‌రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డీటీ రవిశంకర్, ఈఓఆర్డీ శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించండి


మాట్లాడుతున్న ఎంపీపీ ఉషామురళీ


దొనకొండ: సంక్షేమ పథకాలను సక్రమంగా ప్రజలకు అందించడంతోపాటు సమస్యలు వేగంగా పరిష్కరించి మంచి పేరు తెచ్చుకోవాలని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని ఎంపీపీ సూచించారు. పంచాయతీల అభివృద్ధికి సర్పంచ్‌లు తీర్మానాలు ఇవ్వాలని జెడ్పీటీసీ సభ్యులు మురికిపూడి సుధాకర్ కోరారు. ఈ ఏడాది మండలంలో 670 మందికి కౌలు కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా 288 అందించామని ఏఓ లక్ష్మీనారాయణ తెలిపారు. పశుగ్రాసం విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని వైద్యాధికారి దేవారెడ్డినాయక్ చెప్పారు. 39 పాఠశాలలో నాడు–నేడు పనులు 90 శాతం పూర్తి చేశామని ఎంఈఓ ఎస్.సాంబశివరావు పేర్కొన్నారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరిస్తామని ఎంపీడీఓ వి.వసంతరావునాయక్ తెలిపారు. విద్యుత్ ఏఈ నాగూర్‌వలి, తహసీల్దార్ ఎం.సువర్ణ, ఈఓఆర్డీ ఎస్.డేవిడ్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్.గఫార్, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### నగరవనం పార్క్ నిర్వహణపై డీఎఫ్ఓ అసంతృప్తి


పార్క్‌ను పరిశీలిస్తున్న డీఎఫ్ఓ

దర్శి: స్థానిక నగర వనం పార్కును బుధవారం సాయంత్రం డీఎఫ్ఓ మోహన్‌రావు పరిశీలించారు. పార్కులో మొక్కలు నాటిన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కాగా పార్కులో రూ.45 లక్షల అవినీతి జరిగిందని, కూలీ పని చేసే ఉద్యోగులకు రూ.12,844 జీతం ఇవ్వాల్సి ఉండగా గత ఏడాది వరకు రూ.6 వేలు, ఈ ఏడాది రూ.7500 మాత్రమే ఇస్తున్నారని, మార్చి నాటికి పనులు ఎందుకు పూర్తిచేయలేదని విలేకరులు డీఎఫ్ఓను ప్రశ్నించగా సమాధానం చెప్పకుండా హడావుడిగా వెళ్లిపోయారు.

### బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం


కొత్తపల్లిలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సహోద్యోగులు

దర్శి: మండలంలోని కొత్తపల్లి జెడ్పీ హైస్కూల్లో ఏడేళ్లుగా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులను నూతన హెచ్‌ఎం కె.కిరణ్ కుమారి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు ప్రమోద్‌కుమార్, శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, ఏలియా, హిమబిందు, సుబ్రహ్మణ్యంను సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.రామారావు, ఎంపీటీసీ సుబ్బారెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, మాజీ చైర్మన్ నాగిరెడ్డి, కె.వెంకటనారాయణ, పి.కృష్ణ, వి.జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యాన పంటలపై రైతులు దృష్టి సారించాలి

ముండ్లమూరు: రైతులు ఉద్యాన పంటలపై దృష్టి సారించాలని కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యానవన శాస్త్రవేత్త ఎం.శివ సూచించారు. మండలంలోని భీమవరం గ్రామంలో బుధవారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో మిరప సాగులో యాజమాన్య పద్ధతులపై దళిత రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీబీఆర్‌సీ జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, మండల కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ జి.వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

### యాసిడ్ వాడకంపై అప్రమత్తంగా ఉండాలి

ముండ్లమూరు: పాలకేంద్రం నిర్వాహకులు యాసిడ్ వాడకంపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై యూవీ కృష్ణయ్య సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం మండలంలోని పాల కేంద్రాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. యాసిడ్ వాడకానికి సంబంధించిన రికార్డులు మెయింటెయిన్ చేయాలని, అపరిచిత వ్యక్తులకు యాసిడ్ ఇవ్వవద్దని చెప్పారు.

### భక్తులకు మెరుగైన సేవలందించాలి


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న అసిస్టెంట్ కమిషనర్

మార్కాపురం: జిల్లాలోని ఆలయాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరెడ్డికి మునిసిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అసిస్టెంట్ కమిషనర్ బుధవారం మార్కాపురంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని, ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి సన్మానించారు.

### తేలిక నేలల్లో సజ్జ సాగుతో మేలు

తాళ్లూరు(ముండ్లమూరు): సజ్జ పంట సాగు చేసే రైతులు తేలిక పాటి నేలను ఎంచుకోవడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని ఏఓ బి.ప్రసాదరావు పేర్కొన్నారు. మండలంలోని నాగంబొట్లపాలెంలో కంకి దశలో ఉన్న సజ్జ పంటను ఆయన బుధవారం పరిశీలించారు. ఏఓ మాట్లాడుతూ.. తేలిక నేలల్లో ఎకరాకు 70 వేల మొక్కలు ఉండేలా రెండు కేజీల విత్తనాలు చల్లితే సరిపోతుందన్నారు. తద్వారా ఎకరాకు 15 క్వింటాళ్ల దిగుబడి పొందవచ్చన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున తేనె బంక తెగులు సోకే అవకాశం ఉందని, నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రాములను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఏడు రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేస్తే నివారించవచ్చన్నారు. ఆయన వెంట వీఏఏ శ్రీను, రైతులు ఉన్నారు.

## రైల్వే వాళ్లు వదిలేశారు..రైతులే బాగు చేసుకున్నారు!

- రూ.2 లక్షల చందాతో మెటల్ రోడ్డు వేసుకున్న కాటంవారిపల్లె రైతులు


మట్టిని చదును చేసుకుంటున్న రైతులు

కురిచేడు: రైల్వే లైన్ అభివృద్ధి పనుల్లో భాగంగా కురిచేడు మండలంలోని కాటంవారిపల్లె వద్ద గల గేట్ నంబర్ 250 వద్ద నిర్మించిన అండర్ పాస్ అస్తవ్యస్తంగా తయారైంది. అండర్‌పాస్ అడుగు భాగం కాంక్రీట్ వేయకపోవడం, డ్రెయినేజీ నిర్మించకపోవడంతో వర్షాలు కురిసినపుడు మోకాలిలోతు బురద పేరుకుపోయింది. పొలాలకు వెళ్లలేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వ్యవసాయ పనుల సీజన్ ప్రారంభం అవుతున్నందున ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా రైతులంతా కలిసి మెటల్ రోడ్డు వేసుకోవాలని నిర్ణయించుకున్నారు. చందాల రూపంలో రూ.2 లక్షలు పోగుచేసి తమ సొంత ట్రాక్టర్లతో మట్టి తోలారు. బుధవారం డోజర్లతో మట్టిని చదును చేయించి మెటల్ రోడ్డు ఏర్పాటు చేసుకున్నారు.

### పేస్కేలు అమలు చేయాలి

పెద్దదోర్నాల: పేస్కేలు అమలు చేయాలని కోరుతూ మండలానికి చెందిన వీఆర్వోలు బుధవారం తహసీల్దార్ వేణుగోపాలరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్వోల సంఘ మండల అధ్యక్షుడు ఆశీర్వాదం మాట్లాడుతూ తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఈ నెల 20,21 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

### కిరాణా దుకాణాలపై దాడులు

మార్కాపురం టౌన్: పట్టణంలోని 30 కిరాణా దుకాణాలపై తూనికలు కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ రియాజ్, పొదిలి ఇన్‌స్పెక్టర్ మొహిషీన్ ఆధ్వర్యంలో బుధవారం దాడులు నిర్వహించారు. తూకం తక్కువగా బియ్యం బస్తాలు అమ్మడం, కందిపప్పు అధిక ధరకు విక్రయిస్తున్న నలుగురు వ్యాపారులపై కేసులు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ రియాజ్ తెలిపారు. అధికారులు దాడులు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో పలువురు షాపులు మూసివేశారు.

### 15 రోజుల్లో వీఓఏలు రుణాలు రికవరీ చేయాలి

పెద్దదోర్నాల: రుణాల రికవరీకి అధిక ప్రాధాన్యం ఇచ్చి వీఓఏలు 15 రోజుల్లో లక్ష్యాన్ని చేరుకోవాలని డీపీఎం డేవిడ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏరియా కో ఆర్డినేటర్ లక్ష్మీరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఏపీఎం పోలయ్య, ఎల్‌హెచ్ బాలసుబ్రహ్మణ్యం, మేనేజర్ వీరారెడ్డి, సీసీలు పాల్గొన్నారు.

# జోరు వానలో గడప గడపకు ఎమ్మెల్యే అన్నా


జోరువానలో గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే అన్నా

కంభం: ప్రజా సమస్యల పరిష్కారానికి ఓ మంచి వేదిక గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని పెద్దనల్లకాల్వలో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేను స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు, శాలువాలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఓ వైపు జోరుగా వాన కురుస్తున్నా ఎమ్మెల్యే నాయకులతో కలసి ప్రతి ఇంటికి వెళ్లి వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీస్తూ ముందుకు సాగారు. అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకొని సత్వరమే పరిష్కరించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రజల సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని, మీ పరిధిలో లేకుంటే తన దృష్టికి తీసుకొస్తే ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే అన్నా భరోసా ఇచ్చారు. సర్పంచ్ ఓంకారం, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, సర్పంచ్‌లు రసూల్, మహబూబ్‌పీరా, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, నాయకులు వెంకటేశ్వర్లు, ఫజుల్లా రహమాన్, హుస్సేన్‌బాషా, వరికుంట్ల సుబ్బారావు, జాకీర్, ఎంపీడీఓ సయ్యద్ మస్తాన్‌వలి పాల్గొన్నారు.

# నవరత్నాలతో పేదరికం తగ్గుముఖం


సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే కేపీ

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి
- దరిమడుగులో వర్షంలోనే గడప గడపకు..

మార్కాపురం: రాష్ట్రంలో పేదరికాన్ని తొలగించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మార్కాపురం మండలంలోని దరిమడుగు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వర్షం కురుస్తున్నా లెక్కచేయకుండా గొడుగులు పట్టుకొని ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ తిరిగి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో అమ్మఒడి, రైతుభరోసా, విద్యాదీవెన, వసతి దీవెన, వైఎస్సార్ పింఛను తదితర పథకాలను జగనన్న అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అర్హులైన వారు పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యాసంవత్సరం ప్రారంభంలో అమ్మఒడి, ఖరీఫ్ ప్రారంభంలో రైతుభరోసా ఇవ్వడంతో ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం కింద 11 రకాల ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్నట్లు తెలిపారు. అవ్వాతాతలతో ఆప్యాయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రంగారెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, లోకనాథరెడ్డి, చదలవాడ తిరుపతిరెడ్డి, ఎంపీడీఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలతో మెరుగైన పాలన

- ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు
- పెద్దనల్లకాల్వలో సచివాలయం ప్రారంభం


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అన్నా

కంభం: సచివాలయ వ్యవస్థతో రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలందుతున్నాయని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. మండలంలోని పెద్దనల్లకాల్వలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని బుధవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రజల సమస్యలు గ్రామాల్లోనే పరిష్కారమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వలంటీర్లు సచివాలయాల ద్వారా నేరుగా ఇంటి వద్దకే చేరుస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. సచివాలయాలను నూతన భవనాలు నిర్మించడం ద్వారా పనులు మరింత వేగంగా జరుగుతాయని, తద్వారా ప్రజా సమస్యల పరిష్కారం మరింత సులభతరమవుతాయని చెప్పారు. ఎమ్మెల్యేను, ప్రజాప్రతినిధులను సచివాలయ సిబ్బంది సన్మానించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం నాణ్యతలో రాజీపడొద్దు


తర్లుపాడులో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెచ్‌ఎం, సహోద్యోగులు

తర్లుపాడు: విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని డీవైఈఓ చంద్రమౌళీశ్వరరావు ఆదేశించారు. బుధవారం మీర్జపేట, తాడివారిపల్లి, తర్లుపాడులోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు తీరును ఆయన పరిశీలించారు. రికార్డులతో పాటు స్టాక్ రూమ్‌లను తనిఖీ చేశారు. భోజనం నాణ్యత విషయంలో రాజీపడొద్దని స్పష్టం చేశారు. అనంతరం సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లతో తర్లుపాడులోని ఎమ్మార్సీలో డ్రాపౌట్స్‌పై సమీక్షించారు. 10వ తరగతి ఫెయిలైన విద్యార్థులు మళ్లీ పాఠశాలలో చేరేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఆయన వెంట ఎంఈఓ–2 అచ్యుత సుబ్బారావు ఉన్నారు.

➤ తర్లుపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు బి.మాధవి, షేక్ అబ్దుల్ రసూల్, డీవీ రామారావు, ఎస్‌ఎమ్ శ్రీనివాసులు, సయ్యద్ షఫీని హెచ్‌ఎం సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.